క్లుప్తంగా

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మల కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

కె.కోటపాడు : చౌడువాడలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మల కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, వార్డు మెంబర్ వంటాకు గోవిందరావు సమకూర్చిన వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మల ఉత్సవ విగ్రహాలకు గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు చెందిన దంపతులు కల్యాణం నిర్వహించి, పూజలు చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



బూరుగుపాలెంలో ప్లాస్టిక్ నివారణపై చేపట్టిన ర్యాలీ

మాకవరపాలెం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి అన్నారు. మండలంలోని బూరుగుపాలెంలో శుక్రవారం ప్లాస్టిక్ వినియోగం వద్దంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వొబ్బలరెడ్డి వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి



పరీక్ష చేస్తున్న వైద్యాధికారిణి శైలజ

కె.కోటపాడు : వృద్ధులు, చిన్నారులు వేసవిలో ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి శైలజ అన్నారు. ఆర్‌వై అగ్రహారంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు జరిపారు. గర్భిణులను తనిఖీ చేశారు. 122 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వైద్యం కోసం రాలేని 9 మంది ఇళ్లకు వెళ్లి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సన్యాసిరావు, రమణ. ఏఎన్ఎం , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ గుర్తింపు



ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు

నర్సీపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ గుర్తింపు లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. నాక్ బృందం మార్చి 24, 25 తేదీల్లో కళాశాలను పరిశీలించిందన్నారు. కళాశాలలో ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధిని స్వయంగా పరిశీలించిన బృందం కళాశాలను 'బి'గ్రేడ్ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. అందరి కృషితో కళాశాల ఈ ఘనత సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ గుర్తింపుతో కళాశాలకు మరిన్ని సదుపాయాలు సమకూరుతాయన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చలివేంద్రం ప్రారంభిస్తున్న నారాయణమూర్తి

బుచ్చెయ్యపేట : మండలంలోని వడ్డాదిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వడ్డాది టౌన్ అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి కోరారు. శనివారం ఆయన వడ్డాదిలో తన సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి పలువురికి మజ్జిగ, మంచినీళ్లు అందజేశారు.

తెనుగుపూడి-చినగంగవరం రోడ్డుకు మహర్దశ

- రూ. కోటీ 20 లక్షల నిధులు మంజూరు



పొక్లెయిన్‌తో పనులు చేస్తున్న దృశ్యం



తెనుగుపూడి-చినగంగవరం బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

దేవరాపల్లి: ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రత్యేక చొరవతో తెనుగుపూడి-చినగంగవరం రోడ్డుకు మహర్దశ పట్టిందని గరిశింగి సర్పంచ్ గూడెపు రాము, ఎంపీటీసీ సభ్యుడు కోలా వెంకటరమణ (గోపి), తెనుగుపూడి ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు అన్నారు. ఇక్కడ బీటీ రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం చొరవతో రూ. కోటీ 20 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ క్రమంలోనే రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈరోడ్డు అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో భారీ గోతులతో శిథిలమైందన్నారు. ఇప్పుడు ఈ రోడ్డు నిర్మాణం కానుండడంతో చినగంగవరం, తెనుగుపూడి గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కిల్లాన శ్రీనివాసరావు, సలాది కొండలరావు, బీమిని పోతురాజు, రాజుబాబు మాస్టారు పాల్గొన్నారు.

రాయితీపై రైతులకు గడ్డి విత్తనాలు



పశువైద్య సహాకులతో సమావేశమైన పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బైరాగి

కె.కోటపాడు : పశుసంవర్ధకశాఖ ద్వారా పాడి రైతులకు రాయితీపై కాకిజొన్న గడ్డి విత్తనాలు అందించనున్నట్లు ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.బైరాగి అన్నారు. కె.కోటపాడులో శుక్రవారం పశువైద్య సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 74 శాతం రాయితీపై గడ్డి విత్తనాలను 5 కిలోలు రూ.115కు అందించాలని తెలిపారు. నాటిన 45 రోజులకు గడ్డి కోత దశకు చేరుకుంటుందన్నారు. గాలికుంటు టీకాల గురించి పశువైద్య సహాయకులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో కొరువాడ పశువైద్యాధికారి సీహెచ్‌వై నాయుడు పాల్గొన్నారు.

పారదర్శకంగా సామాజిక తనిఖీలు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ ధూళి నాగరాజు

రాంబిల్లి : గ్రామాల్లో చేపట్టే సామాజిక తనిఖీలను పారదర్శకంగా నిర్వహించాలని జెడ్పీటీసీ ధూళి నాగరాజు సూచించారు. రాంబిల్లిలో శుక్రవారం సామాజిక తనిఖీపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిష్పక్షపాతంగా తనిఖీలు నిర్వహించి, అవినీతి జరిగితే రికవరీ చేయాలన్నారు. మండలంలో రూ.7 కోట్ల 65 లక్షల 9,644ల విలువైన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు తెలిపారు. గ్రామాల్లో తనిఖీలు పూర్తయిన తర్వాత మండల స్థాయిలో రాంబిల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, వైస్ ఎంపీపీ కె.లక్ష్మీవడ్డికాసులు, ఏపీవో శ్రీనివాస్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రీ సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆర్డీవో జయరాం

మాకవరపాలెం: భూముల రీ సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని నర్సీపట్నం ఆర్డీవో జయరాం రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న రీ సర్వే ప్రగతితో పాటు స్పందన దరఖాస్తుల పరిష్కార వివరాలపై ఆరా తీశారు. ఈ విషయాల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నట్టు గుర్తించిన ఆర్డీవో మండిపడ్డారు. పనితీరు మార్చుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీలు శంకరావు, కృష్ణమూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు తయారు చేయాలి

రోలుగుంట: మండలంలో కొవ్వూరు, కొమరవోలు, గ్రామాల్లోని సంపద కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారి కె. శిరీషారాణి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతు పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, తడిచెత్త, పొడిచెత్త, వేరు చేసి కేంద్రాల్లో ఎరువులు తయారు చేసి విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు, సర్పంచ్‌లు యర్రంశెట్టి కాంతమ్మ, గొర్లె రమణమ్మ పాల్గొన్నారు.

డ్రగ్స్ బారిన పడితే అంధకారమే



మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్ఐ చంద్రశేఖర్

చోడవరం రూరల్: విదార్థి దశలో డ్రగ్స్‌తో పట్టుబడితే జీవితం అంధకారమవుతుందని ఎక్సైజ్ ఎస్ఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ కారణంగా పట్టుబడిన విద్యార్థులు తీవ్రమైన శిక్షలు ఎదుర్కోవాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, భవిష్యత్‌ను కోల్పోతారన్నారు. ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ డ్రగ్స్ యువత జీవితాలు సర్వనాశనం చేస్తుందన్నారు. ఐక్యూబ్ కేంద్రం, ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెట్విస్ సూకరాజు, ఐక్యూబ్ ప్రతినిధి జి.వి.వి.ఎస్.ప్రసాద్‌బాబు, ఎన్ఎస్ఎస్ పీవోలు మాల్యాద్రి, లక్ష్మి, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలతోనే సంపూర్ణ ఆరోగ్యం



కొత్తకోటలో పోషక విలువలు కలిగిన పదార్థాల ప్రదర్శన

రావికమతం: కొత్తకోట సెక్టర్ పరిధిలో పోషణ పక్వాడ్ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల పోషక విలువలు కలిగిన పదార్థాలను చక్కగా ప్రదర్శించి, వాటిని తీసుకుంటే రక్తహీనత దరి చేరదని, పిల్లలు, కౌమారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ ప్రాజెక్టు అసిస్టెంట్ పీవో పుష్పదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, ఎంపీటీసీ-2 పూడి దేవా, ఎంపీటీసీ-3 పైల చినమ్మలు, అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సూచనలు పాటిస్తే వ్యాధులు దూరం



గర్భిణికి సూచనలు ఇస్తున్న వైద్య సిబ్బంది

నాతవరం: గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సూచనలు పాటిస్తే ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని నాతవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసన్న అన్నారు. మండల కేంద్రంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు రక్తహీనత నివారణ, ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎ.విజయలక్ష్మి, కార్యకర్తలు వసంత, సత్యవతి, అయాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

వైఎస్సార్ ఆసరా సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం, మాజీ ఎంపీపీ భాస్కరరావు, బాబూరావు

దేవరాపల్లి: వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారన్నారు. సమావేశం విజయవంతానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

టెన్త్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



తెనుగుపూడి హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

దేవరాపల్లి: తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, మండల అధ్యక్షుడు కొరుపోలు శ్రీను పరీక్షా మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. దాతల సహాయంతో సమకూర్చిన ఈ మెటీరియల్‌ను స్థానిక హెచ్ఎం వి. ఉమాశంకర్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ టెన్త్‌లో పదికి పది పాయింట్లు సాధిస్తే రూ. 10 వేలు, 9.5 జీపీ సాధిస్తే రూ. 5 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని వీడాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పు అజయ్‌కుమార్, స్వామినాయుడు, ఆదినారాయణ, రంధి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

గొంపలో పౌరహక్కుల దినోత్సవం



సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ మహేశ్వరరావు

రావికమతం: గొంప గ్రామంలో సర్పంచ్ కంట్రెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ మహేశ్వరరావు పాల్గొని పలు అంశాలపై వివరించారు. దళితుల హక్కులు, చట్టాలు, అంటరానితనం, బాలకార్మికుల చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో పౌరుల హక్కుల సాధనకు సర్పంచ్ చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామంలో నాటు సారా, గంజాయి సరఫరా చేయకూడదన్నారు. అలా ఎవరైనా చేస్తే కమిటీ దృష్టికి తీసుకువచ్చి నిర్మూలనకు కృషి చేయాలని తీర్మానించారు. ఆర్ఐ చినబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

321 మందికి వైద్య సేవలు



కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్ష చేస్తున్న వైద్యుడు

బుచ్చెయ్యపేట : మండలంలోని ఎల్‌బీ పురంలో వైఎస్సార్ కంటి వెలుగులో 321 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. విశాఖ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది బంగారుమెట్ట, లోపూడి, శింగవరం, ఎల్‌బీపురం తదితర గ్రామాలకు చెందిన రోగులకు సేవలందించారు. వీరిలో కంటి సమస్య ఉన్న 22 మందిని ఆపరేషన్లకు, 44 మందికి కళ్ల అద్దాలకు ఎంపిక చేశారు. సర్పంచ్ తమరాన శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు సాయం రమేష్, నాయకులు యెనుముల వాసు, శిరిగిరిశెట్టి నానాజీ, దొండా రాజా, ఏఎన్ఎం ప్రభావతి, సెక్రటరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాములకు వెండి కిరీటం బహూకరణ



తారువ రామాలయ పురోహితుడికి వెండి కిరీటం అందజేస్తున్న దాతలు

దేవరాపల్లి: మండలంలోని తారువ రామాలయంలోని సీతారాముల వారికి భక్తులు వెండి కిరీటాన్ని బహూకరించారు. గ్రామానికి చెందిన మలిరెడ్డి మహలక్ష్మీనాయుడు దంపతులు, మలిరెడ్డి అర్జునరెడ్డి దంపతులు, మలిరెడ్డి శ్రీనివాసరావు దంపతులు సుమారు రూ. 60 వేలు విలువ చేసే వెండి కిరీటాన్ని తయారు చేయించి ఆలయ పురోహితుడు కామేశ్వరావుకు శనివారం అందజేశారు. కిరీటాన్ని సీతారాముల వారికి అలంకరించారు.

సకాలంలో రీసర్వే పూర్తి చేయాలి



రీసర్వేపై సూచనలు చేస్తున్న తహసీల్దార్ కనకారావు

నాతవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న భూ రీసర్వే సకాలంలో పూర్తి చేయడమే ధ్యేయంగా పని చేయాలని తహసీల్దార్ పి.కనకారావు అన్నారు. తన కార్యాలయంలో శుక్రవారం వీఆర్వోలు, సర్వేయర్లలతో సమావేశం నిర్వహించారు. మండలంలో 39 రెవెన్యూ గ్రామాలకు గాను 8 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామన్నారు. మిగతా గ్రామాల్లో యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసేందుకు అంతా అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చయన్లు, ఆర్ఐ నారాయణరావు, సర్వేయర్లు విజయకుమార్, జగదీష్ వీఆర్వోలు పాల్గొన్నారు.

హౌసింగ్ డే నేడు

కోటవురట్ల : స్థానిక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్దనున్న వైఎస్సార్ జగనన్న కాలనీలో శనివారం హౌసింగ్ డే నిర్వహించనున్నట్టు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు లేఅవుట్‌ను సందర్శించి సమస్యలు తెలుసుకుంటామని తెలిపారు.

'ప్లాన్ అప్రూవల్ అవకతవకలపై విచారణ జరపాలి'

నర్సీపట్నం: మండలంలో గబ్బాడ పంచాయతీలో ఇళ్ల ప్లాన్ అప్రూవల్‌లో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని తమరాన గోవిందరావు డిమాండ్ చేశారు. పంచాయతీలో మంజూరు చేసిన ప్లాన్ అప్రూవల్‌కు సంబంధించిన వివరాల కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసినప్పటికీ సచివాలయ సిబ్బంది తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. పంచాయతీ పాలకులు, సచివాలయ సిబ్బంది ప్లాన్ అప్రూవల్‌లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారన్నారు. అధికారులు సమగ్ర విచారణ జరిపితే పంచాయతీలో జరుగుతున్న అవినీతి బయటపడుతుందన్నారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సచివాలయ సెక్రటరీ కొండారావును వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

దుర్గమ్మ తల్లి దేవాలయం ప్రారంభం



దుర్గమ్మకు పూజలు చేస్తున్న చిక్కాల రామారావు

పాయకరావుపేట : మండలంలోని పెంటకోట బీచ్‌లో దుర్గమ్మ తల్లి దేవాలయాన్ని ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్‌చార్జి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు శుక్రవారం ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. సప్తగిరి హేచరిస్ అధినేత సత్తిసూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ, ఉపసర్పంచ్ చిక్కాల బాబు, జిల్లా పబ్లిక్ వింగ్ చైర్మన్ దగ్గుపల్లి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు మూడు కేంద్రాలు

మాకవరపాలెం: ఏప్రిల్ 3 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు మూడు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఎంఈవో నరేష్ తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఐదు ప్రభుత్వ, ఒక ప్రైవేటు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 820 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొననున్నట్టు చెప్పారు.

మైహోమ్ ఉపకార వేతనాలకు ఎంపిక



మైహోమ్ ఇండస్ట్రీస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులతో కర్మాగారం ప్రతినిధులు

యలమంచిలి : మైహోమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కలిగిన విద్యార్థులను కర్మాగారం ప్రతినిధులు శుక్రవారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కర్మాగారం వైస్ చైర్మన్ వీహెచ్ చౌదరి మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి తమ సంస్థ అందించే స్కాలర్‌షిప్పులు ప్రతిభగల పేద విద్యార్థులకు ఎంతో కొంత ఉపయోగపడితే చాలన్నారు. ఇందుకు రూ.లక్షా 80 వేలు కేటాయించినట్టు తెలిపారు. మండలంలో ఒక్కో పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున, 10 స్కూళ్ల నుంచి 30 మందిని ఎంపిక చేసినట్టు తెలిపారు. పాఠశాల విద్యకు సహకారంతో పాటు, ఉచిత వైద్య శిబిరాలు, వివిధ సంక్షేమ కార్యక్రమాలను తరచుగా గ్రామాల్లో చేపడుతున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 10 పాఠశాలల హెచ్‌ఎంలు, సంస్థ సీనియర్ డీజీఎం ఎల్ శ్రీనివాసరావు, సీఎస్‌వో డి.వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

'మన్యం ధీరుడు సీతారామరాజు' షూటింగ్ ప్రారంభం



భో గొండమ్మ గుడిలో అమ్మవారిపై తొలిషాట్ చిత్రీకరిస్తున్న చిత్ర యూనిట్

చీడికాడ: మండలంలోని కోనాం భోగొండమ్మ గుడిలో 'మన్యం ధీరుడు సీతారామరాజు' చిత్రం షూటింగ్ శుక్రవారం ప్రారంభమయింది. ఆర్‌వీవీ మూవీస్ బేనర్‌లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు నిర్మాత, సీతారామరాజు పాత్రధారి ఆర్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. ముందుగా స్క్రిప్ట్‌ను అమ్మవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు యర్రా అప్పారావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మొదటి షాట్ అమ్మవారిపై తీశారు. చిత్ర దర్శకుడు నరేష్ మాట్లాడుతూ చిత్రం మొత్తం కోనాం పరిసరాల్లోనే చిత్రీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు సుంకర శ్రీనివాసరావు, కిముడు సన్యాసిరావు, సలుగు భీమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రంగస్థల కళలకు తగ్గని ఆదరణ

చీడికాడ: గ్రామీణ ప్రాంతాల్లో రంగస్థల కళా రంగానికి ఆదరణ తగ్గలేదని జిల్లా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు యర్రా అప్పారావు అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఖండివరంలో ప్రముఖ రంగస్థల కళాకారులు గయోపాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం ప్రధాన ఘట్టాలను ప్రదర్శించారు. చుట్టుపక్కల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో సుంకర శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సూర్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం. సన్నిబాబు, సుంకర కొండబాబు, మాజీ సర్పంచ్ సింగంపల్లి ముత్యాలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మేరుగ తెనుగుపూడి గురుకులం సందర్శన నేడు

దేవరాపల్లి: దేవరాపల్లి మండలం తెనుగుపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున శనివారం సందర్శిస్తారని ప్రిన్సిపాల్ సీహెచ్ రవీంద్రనాథ్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు విద్యాలయానికి చేరుకుంటారన్నారు. విద్యార్థులతో సమావేశమై పాఠ్యాంశాల బోధన, భోజనం తదితర అంశాలపై మంత్రి ఆరా తీస్తారన్నారు. సాయంత్రం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమవుతారన్నారు.